ప్రతి ఓటు అత్యంత ముఖ్యం

- ఓటర్ల నమోదులో బాధ్యత వహించండి
- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి


ఆత్మకూరు, చేజర్ల మండలాలకు చెందిన బాధితుల బంధువులకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు: వైఎస్సార్‌సీపీ తరఫున బూత్‌లెవల్ ఏజెంట్లుగా నియమించబడిన ప్రతి ఒక్కరూ నూతన ఓటర్ల నమోదు, ఓట్ల తొలగింపు ప్రక్రియలో బాధ్యతగా వ్యవహరించాలని, ప్రతి ఓటు అత్యంత ముఖ్యమన్న విషయాన్ని గుర్తెరగాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని శ్రీధర్ గార్డెన్స్‌లో మంగళవారం నిర్వహించిన బీఎల్‌ఏల శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రానున్నది ఎన్నికల సమయం కావడంతో ఓటర్ల జాబితాపై దృష్టి సారించి జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదయ్యేలా చేయాలని, గ్రామాల్లో లేని వాళ్లు, మృతి చెందిన వారి ఓట్లు తొలగింపులో బాధ్యత వహించి ఫారం–6, ఫారం–7లను అందజేయాలన్నారు. డిసెంబరు 9వ తేదీ వరకు ఓటర్ల నమోదు, తొలగింపు ప్రక్రియ గడువు ఉన్నా, అంత వరకు ఆగకుండా పారదర్శకంగా, వేగంగా పూర్తి చేయాలని బీఎల్‌ఏలకు నాయకులు సహకరించాలన్నారు. దొంగ ఓట్ల తొలగింపులో క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు.

సోషల్ మీడియా వర్కర్లతో సమావేశం

అనంతరం అదే ప్రాంగణంలో పార్టీ సోషల్ మీడియా వర్కర్లతో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. ప్రతిపక్ష తప్పిదాలను, గ్రామాల్లో వారు చేస్తున్న దౌర్జన్యాలను వెంటనే తిప్పికొట్టాలని ఆయన సూచించారు. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో వేగంగా సమాచారాన్ని అందివ్వాలన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి పీఠంపై కూర్చొనేలా సోషల్ మీడియా కీలకపాత్ర వహించాలన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

అనేక కారణాలతో ఆరోగ్యశ్రీ వర్తించక వైద్యం చేయించుకునేందుకు సొంత నిధులు వెచ్చించిన పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మంగళవారం అందజేశారు. మొత్తం రూ.18.63 లక్షల చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే అందజేశారు. ఆత్మకూరు, ఏఎస్‌పేట, చేజర్ల, మర్రిపాడు మండలాలకు చెందిన పది మందికిపైగా బాధితులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు కౌన్సిలర్లు తిరుపతమ్మ, రాధికారెడ్డి, ఎం రాజశేఖర్, పార్టీ నాయకులు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, వావిలేరు సర్పంచ్‌లు రాంబాబు, తేళ్ల శేఖర్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు సానా వేణుగోపాల్‌రెడ్డి, పూనూరు గంగాధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎడతెరిపిలేని వర్షం


వర్షానికి అల్లూరు ప్రధాన రహదారి జలమయం

అల్లూరు: బంగాళాఖాతంలో కొనసాగుతున్న ద్రోణి ప్రభావంతో మండల వ్యాప్తంగా మంగళవారం ఉదయం నుంచి ఎడతెరిపి లేని వర్షం కురుస్తోంది. వర్షానికి జనజీవనం స్తంభించింది. రోడ్లన్నీ జలమయం కావడంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. వర్షం పడుతుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మండలంలో ముసురు

జలదంకి: మండలంలో మంగళవారం ఉదయం నుంచి ముసురు పట్టింది. ప్రస్తుతం మండలంలో రైతులు వరినారుమడులు సిద్ధం చేసుకుంటున్నారు. పెద్ద వర్షాలు వచ్చి చెరువుల్లోకి నీరు చేరితే వరినాట్లు వేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. కొంత మంది రైతులు ఇప్పటికే వరినాట్లు పూర్తి చేసుకున్నారు. ఈ సమయంలో వర్షాలు బాగా కురిస్తే తమకు మేలు జరుగుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

చేజర్లలో చిరు జల్లులు

చేజర్ల: బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావంతో మంగళవారం మండల వ్యాప్తంగా చిరు జల్లుల నుంచి మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. సోమవారం సాయంత్రం నుంచి ఆకాశం మేఘావృతమై ముసురు వాతావరణం ఏర్పడింది. వర్షాలు కురవడంతో వాతావరణం కాస్త చల్లబడింది. నాలుగైదు రోజుల పాటు వర్షాలు కురిస్తే రైతులు వ్యవసాయ పనులకు సన్నద్ధం కానున్నారు.

సోమశిల ఉత్తర ఉప కాలువల మరమ్మతులు


ఆత్మకూరు చెరువుకు సాగునీరందించే ఏబీ చానల్ పూడిక పనులు చేయిస్తున్న సోమశిల జలాశయం అధికారులు

ఆత్మకూరురూరల్: సోమశిల జలాశయం ఉత్తర కాలువ పరిధిలోని పలు ఉపకాలువల మరమ్మతులకు మంగళవారం నాల్గో డివిజన్ అధికారులు శ్రీకారం చుట్టారు. ఉత్తర కాలువ పరిధిలోని 24ఆర్ నుంచి 38ఆర్ వరకు గల ఉప కాలువలు అన్ని పూడిక తీతలతో పాటు అవసరమైన మరమ్మతులు చేపట్టినట్లు సోమశిల జలాశయం నాల్గో డివిజన్ ఈఈ రమణారెడ్డి, డీఈ మెట్టుకూరు మురళీ కృష్ణారెడ్డి తెలిపారు. ప్రధానంగా ఆత్మకూరు చెరువుకు సాగునీరు అందించే ఏబీ చానల్ పూర్తిస్థాయిలో సేవలు అందించేలా తగు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతానికి సోమశిల జలాశయం నుంచి ప్రభుత్వ ఆదేశాల మేరకు సాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జలాశయం ఏఈ పరమేశ్వరరెడ్డి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల ప్రాముఖ్యతను గుర్తించండి


ఆత్మకూరు: విజేత విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం


సోమశిల: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓలు

ఆత్మకూరు: విద్యార్థులకు, యువతకు విజ్ఞానం పెంపొందేలా గ్రంథాలు, వివిధ రకాల పుస్తకాలు లభించే గ్రంథాలయాల ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని పలువురు వక్తలు అన్నారు. వారం రోజులుగా నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలు మంగళవారం లైబ్రేరియన్ ఓంకారం రాజు ఆధ్వర్యంలో ముగిశాయి. ఇటీవల పలు పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. తెలుగు భారతి సేవా సమితి అధ్యక్షుడు ఎస్ సుబ్బరాయుడు, విశ్రాంత హెచ్‌ఎంలు కేవీ శేషారెడ్డి, ఎస్ వెంకటేశ్వర రెడ్డి, మేధా, ప్రగతి, పాఠశాలల కరస్పాండెంట్ టీసీ సుబ్బయ్య, ఎస్ రామ్మోహన్‌రెడ్డి, కోటేశ్వర రెడ్డి, హెచ్‌ఎం సత్తార్ సాహెబ్, బి శ్రీనివాసులు, గంగాధర్, లైబ్రేరీ అసిస్టెంట్ ఎల్.తనూజ పాల్గొన్నారు.

సోమశిల: విద్యార్థులు తమ పాఠ్యపుస్తకాలతో పాటు గ్రంథాలయ పుస్తకాల ద్వారా విజ్ఞానాభివృద్ధి పొందాలని ఎంఈఓలు బాలకృష్ణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం అనంతసాగరం శాఖా గ్రంథాలయంలో వారోత్సవాల ముగింపు కార్యక్రమం జరిగింది. అంబేడ్కర్, అబ్దుల్ కలాం, నెహ్రూ వంటి మహనీయులు గ్రంథాలయాల ద్వారా ఉన్నతంగా చదువుకుని గొప్ప వ్యక్తులుగా ఎదిగారన్నారు. గ్రంథాలయాల్లో దేశ సంస్కృతి, సంప్రదాయాలు, విద్య, వైజ్ఞానిక, పోటీ, ప్రవేశ పరీక్షల మెటీరియల్స్ లభ్యమవుతాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వారోత్సవాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. హెచ్‌ఎం లక్ష్మీప్రసన్న, తెలుగు పండిట్ మాలిని, మొహ్మద్, జేవీవీ నేత వేము పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

కలిగిరి: గ్రంథాలయాలను అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయాధికారి ఆత్మకూరి సురేంద్రబాబు తెలిపారు. కలిగిరిలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గ్రంథాలయాల వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం భీమేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

వరికుంటపాడు: స్థానిక శాఖ గ్రంథాలయంలో ఈ నెల 14 నుంచి ప్రారంభమైన 56వ గ్రంథాలయ వారోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. లైబ్రేరియన్ ఏ సునీల్‌కుమార్, హెచ్‌ఎం వీరభద్రయ్య మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలకు వెళ్లడం అలవాటు చేసుకోవాలన్నారు. విజ్ఞాన, వినోద, పోటీతత్వ, పురాణ గ్రంథాలు అందుబాటులో ఉంటాయన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు.


వరికుంటపాడు: బహుమతులు అందుకున్న విద్యార్థులతో హెచ్‌ఎం తదితరులు

నేడు జగనన్నకు చెబుదాం

ఉదయగిరి: పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో బుధవారం కలెక్టర్ హరినారాయణన్ ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం జరుగుతుందని తహసీల్దార్ సాన శ్రీనివాసులు రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజలు తమ సమస్యలను తెలియజేసి పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బాలల హక్కులకు భంగం కలిగించొద్దు


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎంఈఓ నజీర్‌బాషా

ఆత్మకూరు: బాలబాలికలపై ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పలువురు వక్తలు అన్నారు. మండలంలోని కరటంపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం బాల్య వివాహాల నిర్మూలన చట్టాలపై క్రైడ్ ఎంజీఓ సంస్థ అధ్యక్షుడు వాగాల శ్రీహరి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆత్మకూరు ఎంఈఓ షేక్ నజీర్ బాషా, ఎంఈఓ 2 చలపతి, హెచ్‌ఎం మాలకొండలరావు మాట్లాడుతూ 18 నుంచి 21 ఏళ్ల లోపు బాలబాలికలకు బలవంతంగా పెళ్లిళ్లు చేయించడం నేరమన్నారు. చిన్న వయసులోనే వివాహాలు చేయడం వల్ల వారికి ఆరోగ్య, దాంపత్య సమస్యలు తలెత్తుతాయన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నారాయణమ్మ, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పెంచలనరసయ్య, ఆత్మకూరు ఏఎస్సై వెంకయ్య, ఉపాధ్యాయులు మోహన్‌రావు, మణెమ్మ, పలువురు వలంటీర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కులగణన సర్వేపై శిక్షణ


మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ చిరంజీవి

సంగం: సంగం వెలుగు కార్యాలయంలో జరుగుతున్న కులగణన సర్వే శిక్షణా తరగతులను జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవి మంగళవారం పరిశీలించారు. సీఈఓ చిరంజీవి మాట్లాడుతూ కులగణన యాప్‌పై వివరించారు. ప్రతి ఒక్కరూ సర్వేను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గోపి, ఎంఈఓ జానకీరాం, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, అధికారులు పాల్గొన్నారు.

ఉదయగిరి: పట్టణంలోని స్త్రీశక్తి భవనంలో మంగళవారం వలంటీర్లు సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులకు కుల గణనపై ఎంపీడీఓ డీ ఈశ్వరమ్మ శిక్షణ నిర్వహించారు. కుల గణన సర్వేను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ప్రతి సచివాల య పరిధిలో ఈ నెల 27 నుంచి కుల గణన సర్వే చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ టి.శ్రీనివాసులు, ఏపీఎం ఖాజారంతుల్లా, ఏఎస్‌డబ్ల్యూఓ ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

బాధ్యతగా కులగణన సర్వే

వరికుంటపాడు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేను బాధ్యతగా నిర్వహించాలని ఎంపీడీఓ చేవూరి శ్రీదేవి అన్నారు. ఆమె మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు మల్లికార్జున, ఎంఈఓ షాఉద్దీన్, ఈఓపీఆర్డీ సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

కుల గణనపై శిక్షణ

చేజర్ల: కుల గణనపై మంగళవారం వలంటీర్లకు, స్పెషల్ ఆఫీసర్లకు శిక్షణ ఇచ్చారు. నాగులవెలటూరు, ఏటూరు, చేజర్ల, మడపల్లిలో ఈ శిక్షణ ఇచ్చారు. ప్రత్యేక యాప్ ద్వారా ఈ కుల గణన చేసేలా సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ నెల 27 నుంచి డిసెంబర్ 3వ తేదీ వరకు కులగణనపై సర్వే ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్కే కలిముల్లా, ఏపీఎం సుజన తదితరులు పాల్గొన్నారు.

రేపు మండల సమావేశం

దుత్తలూరు: మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం ఉదయం 10.30 గంటలకు ఎంపీడీఓ కార్యాలయం సమావేశ మందిరంలో జరుగుతుందని ఎంపీడీఓ సాయిప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ చేజర్ల జయంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష, వివిధ శాఖలకు సంబంధించిన నివేదికలు, ఇతర అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. ఎంపీటీసీలు, కో–ఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని ఆయన కోరారు.

క్లుప్తంగా

వైఎస్సార్ బీమా తక్షణ సహాయం


వైఎస్సార్ బీమా ఆర్థిక సాయాన్ని అందజేస్తున్న నాయకులు

అల్లూరు: మండలంలోని పురిణి సచివాలయ పరిధిలో గుంపర్లపాటి సుబ్రహ్మణ్యం ఇటీవల మరణించడంతో వైఎస్సార్ బీమా తక్షణ సహాయం కింద రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అతని కుటుంబ సభ్యుడు నాగేంద్ర బాబుకు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు తాండ్ర మల్లికార్జున, సచివాలయం వెల్ఫేర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఈ–క్రాప్ ధ్రువపత్రాలు

ఉదయగిరి: ఉదయగిరి వ్యవసాయ సబ్‌డివిజన్ పరిధిలో పంట నమోదు చేసుకున్న రైతులకు రైతుభరోసా కేంద్రాల ద్వారా పంట నమో దు ధ్రువపత్రాలు పంపిణీ చేయనున్నట్లు ఇన్‌చార్జి వ్యవసాయ సహాయ సంచాలకులు పి.చెన్నారెడ్డి అన్నారు. ఆయన మంగళవారం తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ఈక్రాప్ నమోదు ధ్రువపత్రాలు ప్రింట్ తీసి రైతులకు అందించేందుకు ప్రతి రైతుభరోసా కేంద్రానికి రూ.500 జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి పి.సత్యవాణి విడుదల చేసినట్లు తెలిపారు. ధ్రువపత్రాలతో పంటల బీమా, పంట రుణాలు, సున్నా వడ్డీ, తదితర వ్యవసాయ పథకాలు పొందేందుకు ఉపయోగపడతాయన్నారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ


ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అయ్యప్పలు

ఆత్మకూరురూరల్: మండలంలోని బొటికర్లపాడులో మంగళవారం రాత్రి అయ్యప్ప పడిపూజ వైభవంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన పాశం వెంకటేశ్వరస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజల్లో వింజమూరు, ఆత్మకూరు, దుత్తలూరు, మర్రిపాడు తదితర మండలాల నుంచి పెద్ద సంఖ్యలో అయ్యప్పమాల దీక్షధారులు హాజరై భజనలతో హోరెత్తించారు. గురుస్వాములు అయ్యప్ప పూజల్లో పాల్గొని మెట్ల పూజ, భిక్ష, తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

రామాలయంలో చోరీ


గ్రామస్తుల నుంచి వివరాలు సేకరిస్తున్న సీఐ ఫిరోజ్, ఎస్సై సూర్యప్రకాష్‌రెడ్డి

కలిగిరి: మండలంలోని పరికోట కోదండరామ స్వామి ఆలయంలో సోమవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. గ్రామస్తులు, పోలీసుల సమాచారం మేరకు.. గుర్తుతెలియని దుండగులు ఆలయం తలుపులు పగులగొట్టి లోనికి ప్రవేశించారు. ఆలయంలోని రెండు మంగళసూత్రాలు, వెండి శఠారం, హుండీలోని సుమారు రూ. 4 వేల కానుకలు అపహరించారు. సమాచారం అందుకున్న కలిగిరి సీఐ ఫిరోజ్, ఎస్సై సూర్యప్రకాష్‌రెడ్డి మంగళవారం గ్రామానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థుల వర్క్ బుక్స్‌ను పరిశీలించాలి

ఉదయగిరి: ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ప్రతిరోజు విద్యార్థుల వర్క్‌బుక్స్ పరిశీలించి తగిన సూచనలు ఇవ్వాలని ఎంఈఓ–1 మస్తాన్‌వలి అన్నారు. ఆయన మంగళవారం పట్టణంలోని ఉర్దూ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతుల వారీగా విద్యార్థుల పఠనా సామర్థ్యాలను పరిశీలించి వర్క్‌బుక్స్ తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచి వారి విద్యా సామర్థ్యాలను పెంచాలన్నారు. వర్క్‌బుక్స్‌లో విద్యార్థులు రాసిన తప్పులను గుర్తించి తెలియజేయాలన్నారు. పాఠశాల్లోనే మధ్యాహ్న భోజనం తయారు చేయాలన్నారు. పాఠశాల ఆవరణలో ఖాళీగా ఉన్న స్థలాన్ని విద్యార్థులకు ఆట స్థలంగా మార్చేందుకు తన సొంత నిధులు రూ.15 వేలు ఖర్చు చేసిన ఉపాధ్యాయుడు కరీంను అభినందించారు.

పాఠశాలలో తనిఖీ


మర్రిపాడు: మండలంలోని కేతిగుంట ప్రాథమిక పాఠశాలలో ఎంఈఓ–2 ధనలక్ష్మి మంగళవారం తనిఖీ నిర్వహించారు. పాఠశాల రికార్డులు, విద్యార్థుల నోటు పుస్తకాలు, వర్క్ పుస్తకాలు, విద్యార్థుల సామర్థ్యాలు, మధ్యాహ్న భోజనం తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యకర్మంలో పొంగూరు కాంప్లెక్స్ హెచ్‌ఎం సుబ్రహ్మణ్యం, ఎమ్మార్పీ రాజేంద్రకుమార్, సీఎంఆర్టీ కస్తూరయ్య, పాఠశాల హెచ్‌ఎం సురేష్, ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

సంక్షేమానికి వేల రూ.కోట్ల నిధులు

- ఊరూరా ఏపీకి జగనే ఎందుకు కావాలి

గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు అర్హతే ప్రామాణికంగా అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ వేల రూ.కోట్ల నిధులు కేటాయిస్తున్నారని పలువురు వక్తలు అన్నారు. మంగళవారం పలు సచివాలయాల పరిధిలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమాలను నిర్వహించారు. నాలుగేళ్లలో ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాల వివరాలను, మంజూరైన నగదు వివరాల డిస్‌ప్లే బోర్డులను నాయకులు, అధికారులు ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాలను ఎగురవేశారు. వార్డు పరిధిలోని ఇంటింటికి వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, నాయకులు, గృహ సారథులు వెళ్లి వారికి అందిన సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి ఉన్న తేడాను వివరించారు.


అనుమసముద్రంపేట: చౌటభీమవరంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జేసీఎస్ మండల కన్వీనర్ పులిమి వెంకటరమేష్‌రెడ్డి, నాయకులు మాలేపాటి తిరుమలనాయుడు, కృష్ణయ్యనాయుడు, మోహన్‌నాయుడు, మాధవ్ తదితరులు


కొండాపురం: కొమ్మిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న గుడవళ్లూరు సొసైటీ డైరెక్టర్ మన్నం వెంకటసుబ్బయ్య, పార్టీ మండల అధ్యక్షుడు చిమ్మిలి రవీంద్ర, నాయకులు ఎడ్లపల్లి వెంకటరమణయ్య, యరజాల మాల్యాద్రి, యారం మాల్యాద్రి, డి. కమలాకర్, గాడి హజరత్ బాబు, శేషగిరి తదితరులు


కలిగిరి: తెల్లపాడులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ మాల్యాద్రిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కాటం రవీంద్రారెడ్డి, సర్పంచ్ మారేళ్ల దొరసానమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు మారేళ్ల ప్రభావతి తదితరులు


ఆత్మకూరు: వెంకట్రావుపల్లిలో 1, 2 వార్డుల కార్యక్రమంలో మాట్లాడుతున్న జేసీఎస్ కన్వీనర్ సీహెచ్ ఆదిశేషయ్య, చిత్రంలో మున్సిపల్ కమిషనర్ బల్లి నాగేశ్వరరావు, చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, పట్టణ పార్టీ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, కౌన్సిలర్లు శివకోటారెడ్డి, మహబూబ్‌బాషా, రాజశేఖర్, కామాక్షయ్య నాయుడు, పార్టీ నాయకులు కె చిన్నపరెడ్డి, నరేంద్ర, రహీం తదితరులు


జలదంకి: చోడవరంలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లుతో మాట్లాడుతున్న నాయకులు వల్లంరెడ్డి నరసారెడ్డి, కాకర్ల మాలకొండారెడ్డి, నన్నూరి ఆరోన్, సంపతి నర్సింహ, పుచ్చకట్ల వెంకటేశ్వర్లు, సర్పంచ్ వల్లంరెడ్డి సుబ్బమ్మ తదితరులు


సంగం: పెరమనలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ గోపి, సర్పంచ్ నంబూరి రమణమ్మ, పట్టాభి తదితరులు


దుత్తలూరు: నందిపాడులో పార్టీ జెండా ఎగురవేస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు మండ్ల శివ, జేసీఎస్ మండల కన్వీనరు అన్నపురెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఎంపీటీసీ ఎస్తేరమ్మ, నాయకులు నల్లబోతుల వెంకటేశ్వర్లు, చెదులూరి ప్రమీల, మల్లెల బాల ఓబుల్‌రెడ్డి తదితరులు


మర్రిపాడు: చిలకపాడులో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న సర్పంచ్ సిద్ధంరెడ్డి రమాదేవి, పార్టీ మండల అధ్యక్షుడు బొర్రా సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, జేసీఎస్ కన్వీనర్ మోహన్‌రెడ్డి, భీమవరం సొసైటీ చైర్మన్ సోమల మాధవరెడ్డి, ఏపిలగుంట సర్పంచ్ భూమన నారాయణరెడ్డి తదితరులు


పెరుమాళ్లపాడులో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ పీర్ల పార్థసారథి, జేసీఎస్ కన్వీనర్ పూనూరు బాలగంగాధర్‌రెడ్డి, నాయకులు జయరామయ్య, శ్రీధర్, అజ్మీర్, శ్రీహరినాయుడు, వంగవరపు ఆనందర్‌రెడ్డి, శేఖరయ్య, మస్తాన్, చేజర్ల సర్పంచ్ వెంకటేశ్వర్లు తదితరులు


ఆత్మకూరురూరల్: మహిమలూరులో సంక్షేమ పథకాల బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి, ఆత్మకూరు సిండికేట్ ఫార్మర్స్ సొసైటీ చైర్మన్ సానా వేణుగోపాల్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ పట్టెడ చంద్రశేఖర్, నాయకులు గడ్డం శ్రీనివాసులురెడ్డి, నల్లగర్ల మస్తానయ్య, పవన్ కుమార్‌రెడ్డి, ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్, ఏఓ శ్రీనివాసులు తదితరులు


సోమశిల: పాతాళపల్లిలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, మండల జేసీఎస్ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, సర్పంచ్ బిజివేముల ఓబులరెడ్డి, ఎంపీడీఓ మధుసూదన్ రావు, సచివాలయ కన్వీనర్ పాపిరెడ్డి, నాయకులు